ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

యాదాద్రి భువనగిరి

తెలుగు దినపత్రిక

పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 11

సోమవారం 21 జూలై 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


## భారత్-పాక్ మ్యాచ్ రద్దు!




07

# వాడివేడిగా అఖిలపక్ష సమావేశం

## నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత జరగనున్న తొలి సెషన్
- పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం
- అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్లపై మోదీ స్పందించాలని విపక్షాల డిమాండ్







# అన్ని భాషలనూ స్వాగతిస్తాం

- భాష, కులం, మతం సంబంధం లేకుండా హైదరాబాద్ ఎవరైనా రావొచ్చు..
- జాతీయ భాష చర్చనీయాంశంగా మారిన వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** సర్వ మతాలు, సర్వ భాషలకు, విభిన్న సాంప్రదాయాలకు వేదికైన తెలంగాణాకు, ముఖ్యంగా రాజధాని నగరం హైదరాబాద్కు అందరికీ స్వాగతం.. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ ఆసక్తికర ట్వీట్ చేశారు. మహారాష్ట్రాల్లో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు

మిగతా 2 లో

## హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!

- క్రీడా పాఠశాల కూడా..
- వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై స్పందన

# దక్షిణాదిపై ఆధిపత్యం చెలాయించొద్దు

## 'పునర్విభజన'తో దక్షిణాదికి నష్టం

- నియోజకవర్గాల పునర్విభజనలో అన్యాయం చేయొద్దు
- బీహార్లో ఓటర్ల సర్వేపై సందేహాలున్నాయి
- ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదే
- ఓటర్లకు రాజకీయ వ్యవస్థలపై నమ్మకం సన్నగిల్లుతోంది
- జైపూర్లో జరిగిన టాక్ జర్నలిజం చర్చలో కేటీఆర్ కీలకోపన్యాసం
- మేము తెలుగు భాషను ఎవరిపై రుద్దనప్పుడు..
- హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం ఎందుకు?: కేటీఆర్



**రోమింగ్ న్యూస్: హైదరాబాద్ :** జనాభా నియంత్రణ అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం రాజస్థాన్ రాజధాని జైపూర్లో నిర్వహించిన టాక్ జర్నలిజం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల తరఫున వారి సమస్యలను పార్లమెంటులో సమర్థంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని

మిగతా 2 లో



# నేడు, రేపు భారీ వర్షాలు

## 2 రోజులు ఆరెంజ్ అలెర్ట్ జారీ

రాష్ట్రం లో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు రోజుల పాటు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.




ట్రాఫిక్ ఉల్లంఘనులకు

# రెట్టింపు జరిమానా

- వాహనాల్లో పిల్లలతో వెళ్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే బాదుడే
- కేంద్ర చట్టంలో కొత్త ప్రతిపాదనలు
- మెరిట్, డీమెరిట్ పాయింట్లు ఇచ్చే యోచన
- పాయింట్ల ఆధారంగా వాహన బీమా ప్రీమియంలో హెచ్చుతగ్గులు

.. వివరాలు 4లో



శాంతి చర్చలకు రెడీ..

# కానీ, షరతులు వర్తిస్తాయి

- తమ లక్ష్యం పూర్తి కావాలి.. అప్పుడే చర్చిస్తాం
- స్పష్టం చేసిన రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్

.. వివరాలు 4లో



# బోనమెత్తిన హైదరాబాద్

- ఘనంగా పాతబస్తీ లాల్ దర్వాజా బోనాలు
- బోనాలంటేనే తెలంగాణ సంస్కృతి..
- రాష్ట్ర ఆలయాల అభివృద్ధికి రూ.1,290 కోట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం
- ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్రెడ్డి..
- బోనం ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత

03



## ఆలయాలకు నిధులు అడుక్కోవాలా?

- బీజేపీ అధికారంలోకి రాగానే హిందూ పండగలన్నిటికీ నిధులు
- పాతబస్తీని వదిలివెళ్లిన వారంతా తిరిగి రావాలి..
- పాతబస్తీ అంతటా ఆలయాలు నిర్మిస్తాం :బండి సంజయ్



# పిల్లల బయోమెట్రిక్ బడుల్లో అప్డేట్

యోచిస్తున్న యూఐడీఏఐ

.. వివరాలు 4లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 జూలై
2025







# దక్షిణాదిపై ఆధిపత్యం చెలాయించొద్దు

మొదటి పేజీ తరువాయి

పొందుపర్చారన్నారు. జనాభా ఆధారంగా పార్లమెంటులో ఆయా రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో ప్రతి పదేళ్లకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టేవారన్నారు. అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971లో రాజ్యాంగ సవరణ చేసి లోక్‌సభ స్థానాలను 543కు పరిమితం చేసినట్లు చెప్పారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామన్నారని, ఈలోపు దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన కారణంగా ఇక్కడి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశంలేదన్నారు.

దీంతో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య పెరిగి.. అక్కడి వారి ఆధారంగానే కేంద్రప్రభుత్వం ఏర్పడితే.. దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదన్న అనుమానం వ్యక్తంచేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వబోమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పే మాటలను తాము నమ్మడం లేదన్నారు. ఎందుకంటే రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎమ్మెల్యే స్థానాల పెంపుపై దృష్టి పెట్టలేదని, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకశ్మీర్, అసోం రాష్ట్రాలలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచిందని ఆరోపించారు. మందబలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలకు వెళ్లి ఏమీ చేయలేమని చెప్పారు. తాము ఎవరిపై తెలుగు భాషను రుద్దనప్పుడు వాళ్లు ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాగా, ప్రకృతి సహకరించకున్నా.. పంటల సాగుకు సిద్ధపడ్డ రైతులు యూరియా దొరక్క ఇబ్బంది పడుతున్నారని, వారి కష్టాలను కాంగ్రెస్ సర్కార్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు గండ్ర వెంకటరమణారెడ్డి, వాసుదేవరెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. ఓవైపు కేంద్రమంత్రి సేంద్రియ వ్యవసాయం చేయాలంటున్నారని, మరోవైపు కేంద్రం నుంచి ఎరువులు వస్తేనే తాము పంపిణీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయరంగంపై నిర్లక్ష్యం వహించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అని వారు విమర్శించారు.

# నేడు, రేపు భారీ వర్షాలు

**2 రోజులు ఆరెంజ్ అలెర్ట్ జారీ**

**హైదరాబాద్, జూలై 20** : రాష్ట్రం లో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు రోజుల పాటు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడా కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక సిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగి రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఖమ్మం జిల్లా తాగునీటి కోసం సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

**పాలేరుకు రోజూ 2,000 క్యూసెక్కులు**

**రైతులు నారుమళ్లకు వాడుకోవచ్చన్న అధికారులు**

**నాగార్జునసాగర్, జూలై 20** : నాగార్జునసాగర్ నుంచి ఎడమ కాల్వకు ఆదివారం ఉదయం ప్రాజెక్టు అధికారులు నీరు విడుదల చేశారు. ఖమ్మం జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం పాలేరు జలాశయం నింపడానికి నీరు విడుదల చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకూ 1.7 టీఎంసీల నీరు విడుదల చేసినా.. పాలేరు జలాశయం నీటి మట్టం 14 అడుగులకు (మొత్తం నీటి మట్టం 24 అడుగులు) తగ్గింది. దీంతో తాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎడమ కాల్వకు మరోసారి నీరు విడుదల చేశామని అధికారులు పేర్కొన్నారు. ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో పోసిన నారు మడ్లు ఎండిపోకుండా రైతులు ఈ నీటిని వాడుకోవచ్చునన్నారు. ప్రతి రోజూ 2,000 క్యూసెక్కుల చొప్పున పాలేరు జలాశయం నిండేవరకు నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా ఆదివారం సాయంత్రానికి 566.70 అడుగులకు (248.2946 టీఎంసీలు) చేరుకుంది. సాగర్ నుంచి ఎడమ కాల్వ ద్వారా 2,258 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు మొత్తం 4,058 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది.



# అన్ని భాషలనూ స్వాగతిస్తాం

మొదటి పేజీ తరువాయి

జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం సంకేతాలిచ్చింది. తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫొటో నెట్టింట వైరల్ గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లిష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ భాషలలో స్వాగతం.. అని రాసి ఉంది. హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్తో పాటు తెలంగాణ రైజింగ్ - 2047 లోగో. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదల అయింది.

**భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్న వేళ..**

'పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, సెటిల్ అవ్వడానికి, ట్రావెల్ చేయడానికి హైదరాబాద్ కి రావొచ్చని పోస్టర్లో అర్థమవుతుంది. అలాగే మీరు ఏభాష మాట్లాడినా, ఏదుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా.. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది.. అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ పోస్టర్ వైరల్ అవ్వడంతో అంకిత్ కుమార్ అవస్ట్ అనే యూజర్ ఎక్స్ వేదికగా ఫొటోను షేర్ చేస్తూ సర్కార్పై ప్రశంసల జల్లు కురిపించారు. భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్న వేళ సీఎం తీసుకున్న చొరవ ఎంతో ఉత్తేజకరమైందని పేర్కొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నటుడు దుల్కర్

హైదరాబాద్ : విపరీతమైన ఫాలోయింగ్ను సంపాదించు 2 కున్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ఆదివారం జూబ్లీ హిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. టాలీవుడ్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్న ఆయన వరుసగా బ్లాక్బస్టర్ హిట్లు అందుకుంటూ తెలుగులో స్టార్ హీరోల స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమపై దృష్టి సారించారు. కేరళకు చెందిన ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇప్పుడు ఎక్కువగా హైదరాబాద్లోనే కనిపిస్తు న్నారు. తాజాగా ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం మీడియా, సినీ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మర్యాదపూర్వకంగా భేటీసం దర్భంగా సీఎం రేవంత్ ఆయనను శాలువాతో సత్కరించి ఆత్మీయంగా మాట్లాడారు. ఈ భేటీ సమయంలో ప్రముఖ నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్ కూడా దుల్కర్తో పాటు సీఎంగారిని కలిశారు. దుల్కర్, స్వప్నదత్, సుధాకర్ కలిసి రాబోతున్న కొత్త సినిమా ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

# హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!

**అనుబంధంగా క్రీడా పాఠశాల కూడా..**

**వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**

**ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై స్పందన**

**హైదరాబాద్, జూలై 20** : రాష్ట్రంలో మరో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్లలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, దానికి అనుబంధంగా క్రీడా పాఠశాలను మంజూరు చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, యశస్వినీరెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్లలో జాతీయ రహదారికి ఆనుకుని 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందని సీఎం దృష్టికి తెచ్చారు. ఉమ్మడి జిల్లాల వారీగా క్రీడా మైదానాలు, క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించారు. ఓరుగల్లు నగరంలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, విధివిధానాలు సిద్ధం చేయాలంటూ యువజన, క్రీడల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. నెలాఖరులోగా స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు. అతి త్వరలోనే క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల మంజూరుకు చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి వారం, పది రోజుల్లో ఉత్తర్వులు జారీ కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, తమ విజ్ఞప్తికి వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసులపై ముల్తానీల రాళ్ల దాడి

**పోడు భూముల్లో మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ అధికారులు**

**పంట భూముల జోలికి రావద్దంటూ ముల్తానీ మహిళల తిరుగుబాటు**

**ఇచ్చోడ ఎస్సై సహా 8 మందికి గాయాలు**

**ఆదిలాబాద్ జిల్లా సిరిచెల్మలో ఘటన**

**ఇచ్చోడ, జూలై 20** : అటవీ భూముల్లో మొక్కలు నాటడానికి అటవీ అధికారులు, పోలీసులు వెళ్లగా.. తమ భూముల్లో మొక్కలు నాటొద్దంటూ ముల్తానీలు(పోడు రైతులు) వారిపై రాళ్ల దాడి చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మ అటవీ పరిధిలోని కేశవపట్నం గ్రామంలో గత రెండు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం జరిగిన దాడిలో ఇచ్చోడ ఎస్ఐ సహా 8 మంది పోలీసులకు గాయాలయ్యావగా.. వారి వాహనం ధ్వంసం అయ్యింది. వెంటనే వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రతీ ఏటా ఈ అటవీ ప్రాంతంలో అధికారులు మొక్కలు నాటుతుంటారు. అందులో భాగంగానే శనివారం సిరిచెల్మ అటవీ పరిధిలోని 172, 174 కంపార్ట్‌మెంట్లలో మొక్కలు నాటేందుకు అధికారులు.. వారి భద్రత కోసం పోలీసులు వెళ్లారు.



అక్కడి భూములు సాగు చేస్తున్న ముల్తానీలు.. నాటిన మొక్కలను పీకేసి ఆ భూములు తమవేనని, తమ భూముల్లో మొక్కలు నాటవద్దని అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ జోలికి వస్తే ఇక్కడే కొడవళ్లతో ఆత్మహత్యలు చేసుకుంటామని.. అక్కడున్న మహిళా రైతులు బెదిరించడంతో అధికారులు వెళ్లిపోయారు. తిరిగి ఆదివారం ఉదయం అధికారులు, పోలీసులు పకడ్బందీగా గ్రామానికి వెళ్లగా.. గ్రామస్థులంతా ఏకమై పోలీసులపై దాడి చేశారు. దీంతో కేశవపట్నంలో భారీగా పోలీసులను మోహరించారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఇచ్చోడ పోలీసు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పోడు భూముల సమస్యపై అటవీ అధికారులతో చర్చలను కొనసాగించారు.


# అత్యాచారయత్నం.. ఆపై బెదిరింపులు

**భయంతో దివ్యాంగురాలి ఆత్మహత్య**

**హైదరాబాద్‌లోని మీర్‌పేట్‌లో ఘటన**

**సరూర్‌నగర్, జూలై 20** : యువకుడి వేధింపులు భరించలేక ఓ దివ్యాంగురాలు అత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని మీర్‌పేటలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా అన్నంగి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 12 ఏళ్ల క్రితం కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వచ్చి అల్మాసగూడలో నివాసముంటున్నారు. ఆయనకు ఓ కుమారుడు, ఇద్దరు దివ్యాంగ (చెవిటి, మూగ) కుమార్తెలున్నారు. పెద్ద కుమార్తె ఇంటి వద్ద టైలరింగ్ చేస్తుంది. ఈ క్రమంలో వారి ఇంటికి ఎదురుగా ఉండే శ్రీకాంత్ అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. 20 రోజుల క్రితం ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతిపై శ్రీకాంత్ అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు.

ఆమె ప్రతిఘటించడంతో అక్కడి నుంచి పారిపోయాడు. మనస్తాపానికి గురైన యువతి బ్లేడ్‌తో గొంతు కోసుకొని అత్మహత్యకు యత్నించింది, కుటుంబసభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించడంతో కోలుకుంది. ఇంటికొచ్చిన తర్వాత కూడా శ్రీకాంత్ వేధింపులు ఆగలేదు. తల్లిదండ్రులకు విషయం చెబితే చంపేస్తానని శ్రీకాంత్ బెదిరించాడని చెల్లెలికి తెలిపింది. ఈ క్రమంలో తనవల్ల తల్లిదండ్రులకు ప్రాణభయం ఉందన్న భయంతో శనివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శ్రీకాంత్ వేధింపులు భరించలేక తమ కుమార్తె అత్మహత్యకు పాల్పడిందని బాధిత యువతి తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 జూలై
2025



# ఆలేరు ప్రజలకే నా జీవితం అంకితం

## శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట,జూలై 20:(రోమింగ్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోనే తాను శాసనసభ్యుడిగా, ప్రభుత్వ విప్ గా అయ్యానని ,మీ సంపూర్ణ సహకారాన్ని మరచిపోనని ,నాతో మీరు మీతో నేను అని యాదగిరిగుట్ట శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య ప్రమాణ స్వీకారోత్సవ సభలో ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య అధ్యక్షుడిగా కారంపూడి నరసింహచార్యులు, ఉపాధ్యక్షులుగా ముడుంబై గిరిధరాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా ఉంద్రకొండ కిరణ్ కుమారాచార్యులు, కోశాధికారిగా మంగళగిరి చలమాచార్యులు, సహాయ కార్యదర్శిగా మరింగంటి సంతోష్ కుమారాచార్యులు ఎన్నిక కాగా వారందరీ చేత మాజీ అధ్యక్షుడు మరింగంటి రామాచార్యులు పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సమాఖ్య కొన్ని డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని బీర్ల ఐలయ్యకు సమర్పించారు. సానుకూలంగా ఆయన స్పందిస్తూ సమాఖ్యకు పట్టణంలో భవన నిర్మాణానికి స్థలం ఇప్పిస్తానని, పేద వైష్ణవులకు తెల్ల రేషన్ కార్డులు తప్పకుండా ఇప్పిస్తానని , అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని అన్నారు . ముఖ్య అతిథిగా విచ్చేసిన యాదగిరిగుట్ట దేవస్థానం వంశపారంపర ధర్మకర్త బి నరసింహమూర్తి మాట్లాడుతూ సమాఖ్య అభివృద్ధికి తన తోడ్పాటు ,సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన విశ్రాంత ఎంఈఓ ముడుంబై జయ మోహనాచార్య మాట్లాడుతూ దాదాపు పాతిక సంవత్సరాల క్రితం శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య యాదగిరిగుట్ట శాఖను ఏర్పాటు చేశామని, వ్యవస్థాపక, శాశ్వత అధ్యక్షులైన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం నరసింహ చార్యులు కృషి మరువలేనిదని అన్నారు. దేవస్థానం ప్రధానార్చకులు నల్లందిగల్ నరసింహ చార్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య సేవలు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. మరో ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు మాట్లాడుతూ ప్రస్తుత కార్యవర్గం ఎంతో చురుకైనదని, కార్యదక్షతతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి రాష్ట్రంలో పేరు తెచ్చుకోవాలని అన్నారు, సాధ్యమైనంత త్వరగా సమాఖ్య భవన నిర్మాణానికి ఐకమత్యంగా అందరూ కృషి చేయాలని తన వంతు కర్తవ్యం తప్పకుండా ఉంటుందన్నారు. ఉపాధ్యక్షుడిగా పదవి ప్రమాణం చేసిన ప్రముఖ వైద్యుడు ముడుంబై గిరిధరాచార్యులు మాట్లాడుతూ కార్యవర్గానికి ఎన్నికైన వారందరూ సేవా కార్యక్రమాల్లో పోటీ పడాలని ,తద్వారా ఈ కార్యవర్గం సమాఖ్య పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైష్ణవ సేవా సమాఖ్య అధ్యక్షులు ఏవి ఎల్ఎన్ చార్యులు ,రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు పి కృష్ణమాచార్యులు , సన్నిధి హోటల్ కు చెందిన వి ఎల్ నరసింహచార్యులు, రంగాచార్యులు పాల్గొన్నారు.

## బిక్షపతి గౌడ్ ను పరమర్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మోటకొండూరు, రోమింగ్ న్యూస్: మండలంలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్సపొంది డాక్టర్ ల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. ఆదివారం అతనిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. తదుపరి ట్రీట్మెంట్ కొరకు నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందేలా చూస్తామని అధైర్య పడకుండా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మ గాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య పాల్గొన్నారు.

# స్కూల్ క్లాస్ రూమ్‌లలో U సీటింగ్..

**విద్యా రంగం లో వినూత్న మార్పులు**

**ప్రతి విద్యార్థి పై కన్ను**

**విద్యార్థుల భవిష్యత్తుకే వినూత్న ప్రయోగం**

**మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ, జూలై 20: (రోమింగ్ న్యూస్)

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం U సీటింగ్ పద్ధతికి ఆదేశాలు జారీ చేసిందని ఇందుకు అనుగుణంగా జనగామ జిల్లా లోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలో సీటింగ్ అమరిక యు ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....U సీటింగ్ వల్ల..విద్యార్థులందరి కాన్సంట్రేషన్ ఉపాధ్యాయుల బోధన వైపు ఉండి వారి అభ్యసన మెరుగవుతుందనీ అన్నారు తరగతి గది విస్తీర్ణం, అందులో ఉండే విద్యార్థుల సంఖ్యను బట్టి యు అకార సీటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్తున్న కలెక్టర్ మాటల్లోనే U సీటింగ్ ప్రయోజనాలు....

తరగతి గదిలో ఈ విధానంలో కూర్చోబెడితే విద్యార్థుల మధ్య అసమానతలను తొలగిపోయి , వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది పాఠ్యాంశాల భోదన విషయం లో వెనుకభాగంలో కూర్చున్న విద్యార్థులను పరిశీలించడం పూర్తి స్థాయిలో వీలు కాదు... కానీ యు ఆకారంలో ఈ సీటింగ్ విధానం వల్ల ప్రతి ఒక్కరిని దగ్గరగా,సులభంగా వింటున్నారా లేదా అని తెలుసుకోవచ్చు బ్యాక్ బెంచి స్టూడెంట్స్.. సరిగ్గా చదవరు అని ముద్రపడిన వారిలో ..ఈ పద్ధతి ద్వారా వారి ఏకగ్రత ను, సామర్థ్యాలను పెంపొందించవచ్చు తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా కదలగల సౌకర్యం ఉంటుంది. ముఖ్యంగా విద్యార్థులు తక్కువగా ఉన్న తరగతులలో, చిన్న సమూహాలలో బోధనకు ,ఉపాధ్యాయుల వ్యక్తిగత పరిశీలనకు అనువుగా ఉంటుంది. విద్యార్థులను వరుసలో జత చేయడం, విద్యార్థులు వారి పక్కన కూర్చున్న వారితో సులభంగా అభ్యాసాన్ని పంచుకోవడం వీలవుతుంది. పరధ్యానంగా ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు సులభంగా గమనించవచ్చు.

U ఆకారంలో ఉండే సీటింగ్ ఉపాధ్యాయులు – విద్యార్థుల మధ్య ఇంటరాక్షన్‌ను పెంచుతుంది. సాధారణంగా మాట్లాడటానికి ఇష్టపడని విద్యార్థులకు U ఆకారంలో సీటింగ్ అమర్చినప్పుడు తరగతి గదిలో చురుగ్గా ఉంటారు. అంతే కాకుండా ఈ సీటింగ్ పద్దతిలో విద్యార్థుల మనోధైర్యాన్ని మెరుగవుతుంది ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడిని, బ్లాక్ బోర్డును, ఇతర క్లాస్‌మేట్స్‌ను చూడగలరు. ఉపాధ్యాయుడు విద్యార్థులందరితో మాట్లాడగలరు. ఇతర విద్యార్థుల మాట వినడానికి, వారితో చర్చించడానికి సహాయపడుతుంది. తరగతి గదిలో విద్యార్థులందరూ ఏం చేస్తున్నారో ఉపాధ్యాయుడు సులువుగా గమనించవచ్చు. విద్యార్థులు తరగతుల్లో మరింత శ్రద్ధ పెట్టేందుకు సహాయపడుతుంది. సమూహ అభ్యసన సులభమౌతుంది. నలుగురు నుండి ఆరుగురు విద్యార్థులతో కూడిన చిన్న సమూహాల ఏర్పరిచవలసిన అవసరం వచ్చినప్పుడు, విద్యార్థులు త్వరగా మరొక జత డెస్కల వైపు తిరిగి ఒక సమూహాన్ని ఏర్పాటు చేసుకోనీ గ్రూప్ వర్క్ చేసుకోవచ్చు. బహుళ తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు ఈ సీటింగ్ అమరిక విజయవంతంగా తోడ్పడుతుంది. విద్యార్థులు తమ పాఠ్యాంశ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ,ఉపాధ్యులతో ముఖాముఖి సంభాషించడానికి కూడ చాలా అనువుగా ఉంటుంది. ప్రయోగత్మకంగా అమలు అయ్యే.....ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు మెడ లేదా ఇతర అనారోగ్య సమస్య లు తలెత్తితే.. వెంటనే సీటింగ్ లో మార్పు చేయాలని ఆదేశించాము ఇప్పటికే పాఠశాలలో అమలవుతున్న డిజిటల్ బోధన వల్ల ఎంతోమంది విద్యార్థులలో గణనీయమైన అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యాయి....ఇక U సీటింగ్ వల్ల ప్రైమరీ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు U టర్న్ అవ్వాలని తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు. ఇప్పుడు వరకు దేశంలో కొన్ని రాష్ట్రాలలో అమలవుతున్న ఈ సీటింగ్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వ ప్రభుత్వ ఆదేశంతో జనగామ జిల్లాలో వెంటనే ప్రవేశపెట్టడం వల్ల ఇటు విద్యార్థులలో అటు అధ్యాపకుల్లో ఆసక్తితో పాటు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశిద్దాం.

## జెన్ ఎఐ యుగంలో 'గురువుల' పాత్ర మరింత కీలకం

**డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి**



హైదరాబాద్, జూలై 20(రోమింగ్ న్యూస్): : విద్యా రంగంలో జనరేటివ్ ఎఐ (Gen AI) విప్లవాత్మక మార్పులు తెస్తున్నా, విద్యార్థుల జీవితాలను మలిచే అసలైన శక్తి గురువులదే అని ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ ప్రేమికుడు డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

AI ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలదు. కాని విద్యార్థిలో విలువలు నూరిపోసే ఋషితుల స్థానాన్ని ఎప్పటికీ భర్తీ చేయలేదు.

Gen AI టెక్నాలజీ వల్ల గ్రేడింగ్, కంటెంట్ సారాంశీకరణ, లెర్నింగ్ పర్సనలైజేషన్ వంటి పనులు వేగంగా జరుగుతున్నా, బోధనలో మానవ స్పర్శను తేవడంలో, భావోద్వేగాన్ని, నైతికతను బోధించడంలో ఎఐ విఫలమవుతుంది.

ఎడ్యుకేషన్ అంటే కేవలం పరిజ్ఞానం కాదు... జీవన నైపుణ్యం కూడా కావాలి

డా. గోపాల్ రెడ్డి గారు చెప్పిన విధంగా "గురువులు విద్యార్థులలో సామాజిక, భావోద్వేగ, నైతిక విలువలను పెంపొందిస్తారు. క్లాస్‌రూమ్ బోధన కేవలం పాఠ్యాంశాల పరిధిలో మాత్రమే కాకుండా, జీవితం ఎలా ఉండాలో నేర్పే స్థాయికి చేరాలి."

వారు అదేవిధంగా , "ఏఐ ఒక పాఠాన్ని చెబుతుంది. కానీ గురువు ఒక విలువను బోధిస్తాడు. ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చేది యంత్రం అయి ఉండొచ్చు, కానీ ప్రశ్న ఎలా ఆలోచించాలో చెప్పేది మాత్రం గురువు మాత్రమే."

**మానవీయ బోధనే విద్యకు ఆత్మ**

ఈ కాలంలో విద్యార్థులు సోషల్ మీడియా, గూగుల్ వంటి వనరుల ద్వారా సమాచారం సులభంగా పొందగలుగుతున్నా, దానిని ఎలా వాడాలో నేర్పే బాధ్యత గురువులదే. ఫ్యాక్ట్ చెకింగ్, క్రిటికల్ థింకింగ్, నైతిక విశ్లేషణలతో కూడిన బోధన విద్యార్థిని 'బుద్ధిమంతుడిగా' మలుస్తుంది. "విద్యార్థులలో జ్ఞానాన్ని మించిన విలువలు - జవాబుదారితనం, దయ, సహనము – ఇవి ఎఐ శిక్షణ ఇవ్వలేని అంశాలు. ఈ విలువలు బోధించగల శక్తి గురువులకే ప్రత్యేకం," అని డా. గోపాల్ రెడ్డి గారు వ్యాఖ్యానించారు.

**ఏఐ మద్దతుగా ఉండాలి, ప్రత్యామ్నాయంగా కాదు**

"విద్యా విధానం మారుతోంది. టెక్నాలజీ సహకరించాలి. కానీ గురువు మార్పు యొక్క కేంద్ర బిందువుగా కొనసాగాలి. ఎందుకంటే వారు జ్ఞానం కాదు, జీవిత మార్గదర్శకత్వాన్ని ఇస్తారు." ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ మరియు నేషనల్ అడ్వైజర్ – ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్.

## బండ్రు శోభారాణిని కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, వాసవి ఉపాసకులు, ఐ వి ఎఫ్, ఆధ్యాత్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి ఆంజనేయ స్వామి మాట్లాడుతూ బండ్రు శోభారాణి జన్మదినం సందర్భంగా వారిని ప్రత్యేకంగా సన్మానించి యాదగిరి గుట్ట లడ్డు ప్రసాదం అందజేసి, కాచారంలో ఈ నెల 29న నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

## డాక్టర్ వేలును వరించిన నేషనల్ ఐకాన్ అవార్డు



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: టెంపుల్ ఆర్కిటెక్చర్ లో నిపుణులు,యాదాద్రి దేవస్థానం మాజీ స్తపతి డాక్టర్ వేలు నేషనల్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. శిల్పకళా విభాగంలో ఈ ఐకాన్ అవార్డు ఆయనను వరించింది. భారతీయ యువ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ వేలు సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పునర్నిర్మాణంలో స్థపతిగా పనిచేసిన వేలు పద్మశ్రీ అవార్డుతో సత్కారం పొందిన విషయం పాఠకులకు విధితమే. టెంపుల్ ఆర్కిటెక్చర్ లో నిష్ణాతులుగా పేర్గాంచిన వేలుకు నేషనల్ ఐకాన్ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.







# ఆలయాలకు నిధులు అడుక్కోవాలా?

**బీజేపీ అధికారంలోకి రాగానే హిందూ పండగలన్నింటికీ నిధులు**

**పాతబస్తీని వదిలివెళ్లిన వారంతా తిరిగి రావాలి..**

**పాతబస్తీ అంతటా ఆలయాలు నిర్మిస్తాం : కేంద్ర మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో హిందువుల పండుగలు వస్తే.. ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. పన్నులు, బిల్లులు హిందులవి, ఆదాయం మాత్రం ప్రభుత్వానికా..? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే ఎవర్నీ ఎవర్నీ యాచించే అవసరమే లేకుండా బోనాల ఉత్సవాలతోపాటు ఎందువుల పండుగలన్నింటికీ నిధులు కేటాయిస్తామని, పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు నిర్మిస్తామని సంచలన ప్రకటన చేశారు. బోనాల పండుగ సందర్భంగా ఆదివారం హైదరాబాద్లోని లాల్ దర్వాజ అమ్మవారి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గత కొన్నేళ్ళుగా పాతబస్తీని వదిలి వెళ్లిన హిందువులంతా తిరిగి తమ స్వస్థలాలకు రావాలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత బీజేపీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. హిందువులం దరినీ ఓటు బ్యాంకుగా మార్చి సత్తా చాటుదాం అని పిలుపునిచ్చారు. తన ప్రాణం ఉన్నంత వరకు హిందూ ధర్మరక్షణ కోసమే పోరాడుతానని, ఈ దిశగా ప్రతీ ఒక్క హిందువు ధర్మ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.

# కరిచిన పెంపుడు కుక్క.. రేబీస్‌తో యజమాని మృతి

**సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో ఘటన**

**మేళ్లచెరువు, జూలై 20 :** ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటున్న పెంపుడు కుక్కే తమ ఇంట్లో విషాదాన్ని నింపుతుందని ఆ కుటుంబసభ్యులు ఊహించలేదు. దానిపై దాడి చేసిన వీధికుక్కలను యజమాని తరుముతుండగా పొరపాటున పెంపుడు కుక్క ఆయన్ను కరవడంతో రేబిస్ సోకి మరణించారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం కందిబండ గ్రామంలో జరిగింది. కందిబండ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి దక్కం మధు (42) కొంతకాలంగా ఇంట్లో ఓ కుక్కను పెంచుకుంటున్నారు. గత నెల 20వ తేదీన ఆ కుక్కపై కొన్ని వీధి కుక్కలు దాడిచేశాయి.

వాటిని మధు తరుముతుండగా పొరపాటున పెంపుడు కుక్క ఆయన్ను కరిచింది. వెంటనే ఆయన మేళ్లచెర్వు ప్రాథమిక వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందారు. ఈ క్రమంలో ఆయనకు రేబిస్ సోకింది. వ్యాధి తీవ్రం కావడంతో కుటుంబసభ్యులు ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు ఇంటికి తిరిగొచ్చారు. ఈ క్రమంలో రేబిస్ వ్యాధి ముదిరి శనివారం మధు ఇంట్లోనే మృతి చెందారు.

# తూప్రాన్‌లో కుక్కల స్వైరవిహారం

**చిన్నారి సహా 10 మందికి గాయాలు**

**తూప్రాన్, జూలై 20 :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో కుక్కల దాడిలో ఓ చిన్నారి సహా పదిమంది గాయపడ్డారు. పట్టణానికి చెందిన గీత, విశాల్ దంపతుల కుమారుడు అనిరుధ్ (3) ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్క దాడిచేసింది. ఈ దాడిలో అనిరుధ్ కంటికి తీవ్రగాయమైంది. చిన్నారిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఆదివారం ఒక్కరోజే తూప్రాన్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో కుక్కలు దాడిచేయగా మరో పదిమంది గాయపడ్డారు. వీరందరికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించారు.

# ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం

**భవిష్యత్ కార్యాచరణపై 3న సదస్సు: ఆర్.కృష్ణయ్య**

**రాంనగర్, జూలై 20 :** రాష్ట్రంలో 56 శాతం బీసీ జనాభా ఉందని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. అయితే చట్టపరంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆదివారం జరిగిన బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టంలోని లొసుగుల సాకుతో రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు, కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న బీసీ కులగణన వంటి అంశాలపై భవిష్యత్ కార్యాచరణకు ఆగస్టు 3న రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు కులాల వారీగా జనాభా లెక్కలు పక్కాగా చేయాలని ప్రధాని మోదీని కోరారు. ఆ లెక్కల ద్వారా జనాభా నిష్పత్తి మేరకు రిజర్వేషన్లు అందే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 253 డీ6, టీ6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. ఆగస్టు 3న జరిగే సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కుల సంఘాలను ఆహ్వానిస్తున్నామని, వారి అభిప్రాయం ప్రకారం భవిష్యత్ ఆలోచన చేస్తామన్నారు.

# బోనమెత్తిన హైదరాబాద్

**ఘనంగా పాతబస్తీ లాల్ దర్వాజా బోనాలు**

**బోనాలంటేనే తెలంగాణ సంస్కృతి..**

**రాష్ట్ర ఆలయాల అభివృద్ధికి రూ.1,290 కోట్లు**

**పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం**

**ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..**

**బోనం ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్ :** తెలంగాణ బోనాల జాతరతో హైదరాబాద్ పాత నగరం పులకించింది. అడుగడుగునా ఆడపడుచుల బోనాలతో ఓల్డ్ సిటీ పండుగ వాతావరణంతో అలరారింది. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా... శోభాయమానంగా జరిగింది. అమ్మవారికి బోనాలను సమర్పించడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,

రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, తదితరులు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించారు. 400 ఏళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగి నిజాం రాజుల పూజలందుకున్న ట్యాంక్ బండ్ కనకాల కట్ట మైసమ్మ ఆలయానికి నికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పట్టువస్త్రాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా మంత్రులను ఆలయ పురోహి తులు పూర్ణకుంభంతో స్వాగతిం చారు. కాగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నికిం ద్రాబాద్ పార్లమెంటు పరిధిలో జరిగిన బోనాలు ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహిం వారు. సికింద్రాబాద్ మయాంకాళి దేవాలయం, అంబర్ పేట్, నింబోలి అడ్డ వాడిగూడ మహం కాళి దేవాల యాల్లో పూ 18 కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపి, ప్రజణంగా ఆయురారోగ్యాలతో ఉండా లని ఆకాంక్షించినట్లు కిషన్ రెడ్డి చెప్పారు. ఆదివారం నాడు భాగ్యనగరంలో ఎటుచూసినా సంబరమే కనిపించింది. అన్ని ఆలయాల పరిసరాలు అమ్మ వారి నాడు వారి నామ స్మరణతో మార్మోగాయి. లాల్ దర్వాజా సింహ వాహిణి అమ్మవారి బోనాల జాతర తో భాగ్యనగరం అధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

బోనాల సందర్భంగా అల య పరిసరాలు భక్తులతో వంకటలాడాయి బోనాలతో వచ్చే భక్తలకు లయ అదికారులు ప్రత్యేక క్యూ వ్యం ఏర్పాటు చేశారు. భక్తులు

భక్తులు భారీగా ఆలయానికి తరలి వచ్చారు. అమ్మవారి దర్శనానికి గంటల సమయం పట్టినా భక్తులు ఓపికతో నిల్చుని బోనం, కలు సాక సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ నిర్వాహ కులు, అధికారులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి బోనాల కోసం పోలీసులు భారీ భద్రత నిర్వహించడంతో ప్రశాంతంగా బోనాల జాతర ముగిసింది. దాదాపు 2,500 మంది పోలీసులతో ప్రభుత్వం పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. బోనాలు జరుగుతున్న తీరును ఎక్కడికక్కడ సీసీ కెమెరాలతో పర్యవేక్షించారు. అమ్మవారి బోనాల భద్రతా విధుల్లో సిటీ పోలీసులతోపాటు, జిల్లా పోలీసులు కూడా మోహరించారు. జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు, మహిళలపై టీజింగ్ జరగకుండా క్రైమ్ పార్టీలు ఆ ప్రాంతాలు రంగంలోకి దిగాయి. పోకిరిల ఆట కట్టించేందుకు షీ టీమ్స్ అలెర్ట్ అయ్యాయి. సున్నితమైన ప్రాంతాల్లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ను దించారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా బోనాలు జరుగుతున్న పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## బోనాలంటేనే తెలంగాణ సంస్కృతి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బోనాలు అంటేనే తెలంగాణ సంస్కృతిలో భాగమని, గోల్కొండతో మొదలయ్యే ఆషాఢమాస బోనాలు సికింద్రాబాద్ మొదలుకుని లాల్ దర్వాజాలో వెలసిన సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాలకు ఏర్పాట్లు ఘనంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచఖ్యాతి గాంచిన తెలంగాణ బోనాలను మరింత ఆడంబరంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న దేవా లయాలను అభివృద్ధి చేసేందుకు నడుం బిగించా మని, ఇందుకు ఏకంగా రూ.1.290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేసినట్లు వెల్ల డించారు. హైదరాబాద్ మహానగరంలో జరిగే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.20 కోట్ల నిధులు కేటాయించిందని వివరించారు. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉద్యోగులు, సిబ్బంది. అత్యంత జాగ్ర త్తగా వ్యవహరిస్తున్నారని. ఈ ఉత్స వాలు అత్యంత ప్రశాంత వాతా వరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం తరపున ఆదివారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చడం ఆనం దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను క్షేమంగా సుభిక్షంగా చూడా లని, ఈ సమాజాన్ని, భక్తుల ను, విశ్వమానవాళిని చల్లని చూపులతో చల్లగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మ వారిని కోరినట్లు తెలిపారు. పాతబస్తీ ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్న విష యాన్ని డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. భవిష్యత్లో మహంకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని ఉపముఖ్యమంత్రిహామీ ఇచ్చారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి : మంత్రి పొన్నం

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి పొన్నంప్రభాకర్ చెప్పారు. నెల రోజుల పండగగా బోనాలను ఘనంగా జరుపు కున్నామన్న ఆయన.. సింహవాహిని అమ్మవారిని దర్శించుకోవటం ఆనం దంగా ఉందన్నారు. అమ్మవారి బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. అదే విధంగా జోరబండలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని మంత్రి ప్రత్యేక పూజలు చేశాడు.

**భాగ్యలక్ష్మి అమ్మకు ప్రత్యేక పూజలు**

చార్మివార భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని దిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి ఉన్నర్ బార్ ప్రత్యేక పూజలు నిర్వహించాడు. అదే విటి అదే విధంగా హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాతేశ్వరి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేశారు.

## సింహవాహిని అమ్మకు కవిత బోనం

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజ లు ఆయురారో గ్యాలతో ఉండాలని, తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆకాక్షించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు మహొన్నతమైనవని గుర్తుచేశారు. అమ్మ వారని శక్తి కొలది చేసే పూజల్లో సమర్పించే బోనాల్లో ఆధ్యా త్మికతోపాటు ఆరోగ్యసూత్రాలు ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. ఆదివారం బాల్ దర్వాజ సింహవాహిని అమ్మ వారికి బోనాలు సర్పించారు. అలాగే హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో బోనం సమర్పించారు. మిరాలం మండిలోని మహా కాళేశ్వర దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.





# జూన్‌లో జల మట్టాల్లో స్వల్ప వృద్ధి

**రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు**

**మేలో 10.07 మీటర్ల లోతులో లభ్యత**

**జూన్‌లో 9.47 మీటర్లకు తగ్గుదల**

**12 జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరమే**

**అక్కడ 10-15మీటర్ల లోతున జలాలు**

**జూన్‌లో లోటు వర్షపాతమే**



**హైదరాబాద్, జూలై 20 :** రాష్ట్రంలో భూగర్భ జలమట్టాల్లో స్వల్ప వృద్ధి నమోదైంది. జూన్‌లో సగటు భూగర్భ జలమట్టం 9.47 మీటర్లకు చేరింది. ఇది ఏప్రిల్‌లో 10.17 మీటర్లు ఉండగా.. ముందస్తుగా రుతుపవనాల రాకతో మే నెలలో కురిసిన వర్షాలతో 10.07 మీటర్లకు తగ్గింది. జూన్‌లో కురిసిన వర్షాలతో మరింత తగ్గి 9.47 మీటర్లకు చేరింది. మేతో పోలిస్తే జూన్‌లో భూగర్భ జలమట్టాలు సగటున 0.6 మీటర్ల మేర వృద్ధి చెందాయి. రాష్ట్ర భూగర్భ జల వనరుల శాఖ జూన్‌లో రాష్ట్రంలోని 33 జిల్లాల్లోనూ పరిశీలించి రూపొందించిన నివేదిక ఈ అంశాలను వెల్లడించింది. ఆ జిల్లాల పరిధిలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసిన 1,771 పీజోమీటర్ల ద్వారా భూగర్భ జలాలను ప్రతి నెలా సమీక్షించి, తర్వాతి నెలలో నివేదికలు విడుదల చేస్తూ ఉంటారు. రాష్ట్రంలో గరిష్ఠంగా వికారాబాద్ జిల్లాలో 14.74 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. జగిత్యాల జిల్లాలో అతి తక్కువగా 5.14 మీటర్ల లోతులోనే వాటి లభ్యత ఉంది. రాష్ట్రంలో జిల్లాలను సగటు భూగర్భ జలమట్టం (0-5 మీటర్లు, 5-10 మీటర్లు, 10 మీటర్లపైన లోతు) ఆధారంగా మూడు క్యాటగిరీలుగా వర్గీకరిస్తారు. భూగర్భ జలాలు 0-5 మీటర్లలోపు లోతులో ఉంటే సురక్షిత స్థాయిలో ఉన్నట్టు భావిస్తారు. అయితే ఒక్క జిల్లాలో కూడా 0-5 మీటర్ల లోతులో లేవని గుర్తించారు. 21 జిల్లాల్లో 5-10 మీటర్లు, 12 జిల్లాల్లో 10-15 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నట్టు తేలింది. 10 మీటర్లకన్నా లోతుకు పడిపోయిన జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు భావిస్తారు.

## 22 జిల్లాల్లో భూగర్భ జలాల వృద్ధి

గత ఏడాది జూన్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో రాష్ట్రంలోని 22 జిల్లాల్లో భూగర్భ జలమట్టాల్లో వృద్ధి నమోదయింది. మరో 11 జిల్లాల్లో క్షీణత కనిపించింది. గత ఏడాది జూన్‌లో రాష్ట్ర భూగర్భ జలాల సగటు లోతు 9.9 మీటర్లు కాగా.. ఈ ఏడాది జూన్‌లో 9.47 మీటర్లు నమోదైంది. అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 2.19 మీటర్లు, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లాలో 0.09 మీటర్ల వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో మొత్తం 621 మండలాలు ఉండగా, దశాబ్ద కాల సగటుతో పో లిస్తేజూన్‌లో 492 మండలాల్లో భూగర్భ జలా లు వృద్ధి చెందాయి. కాగా, జూన్‌లో రాష్ట్ర వార్షిక సగటు వర్షపాతం 130 మి.మీ. కాగా, ఈ ఏడాది జూన్‌లో 104 మి.మీ. మాత్రమే నమోదైంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 జూలై
2025



# వాడివేడిగా అఖిలపక్ష సమావేశం

**నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు**
**పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత జరగనున్న తొలి సెషన్**
**పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం**
**అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన ప్రభుత్వం**
**పహల్గాం దాడి, ట్రంప్ కామెంట్లపై మోదీ స్పందించాలని విపక్షాల డిమాండ్**



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ప్రతిపక్షాలు బిహార్ లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక పునర్విశ్లేషణ ప్రక్రియ (ఎస్ఐఆర్), పహల్గాం ఉగ్రదాడి, భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సహా పలు అంశాలను లేవనెత్తాయి. కేంద్ర మంత్రి, రాజ్యసభ నాయకుడు జేపీ నడ్డా అధ్యక్షతన ఆదివారం జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, ఆప్, సహా పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ క్రమంలో సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్ష పార్టీలను కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. బిహార్ లో ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) తాలుక పోల్ స్కామ్, భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల గురించి వివరణ వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవ-నెత్తినట్లు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఇండియా కూటమి లోక్ సభ ఎన్నికలకు మాత్రమేనని, ఆప్ సొంతంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి, బిహార్ లో ఎస్ఐఆర్, భారత్- పాక్ మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు తదితర అంశాలను అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ లేవనెత్తిందని ఆ పార్టీ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. కాంగ్రెస్ లేవనెత్తిన కీలక అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో ప్రకటన ఇవ్వాలని కోరామన్నారు. ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ఒడిశా సర్కార్ నిస్సహాయంగా ఉండిపోయిందన్నారు. "ఒడిశాలో బీజేపీ సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరుగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బీజేపీని ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీలో చురుకైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజుల క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బీజేపీ ఆరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాట, అనేక అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తుతాం" అని సస్మిత్ పాత్రా తెలిపారు. భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్ కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. "నేను నాలుగు ముఖ్యమైన అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాను. మొదటిది- పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్- పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దానిపై వివరణ. మూడోది- భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్ కు ప్రపంచంలో ఏ దేశం భారత్ కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్ తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిం దేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం, కార్గిల్ వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్ కు వ్యతిరేకంగా లేదు. కానీ ఇప్పుడు ఎవరూ మనతో లేరు. ఇప్పుడా పరిస్థితి లేదు. అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు భారత్ లో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతం కానుంది. బిహార్ లో ఎస్ఐఆర్ జరుగుతోంది. దీంతో బిహార్ లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారు." అని రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేపథ్యంలో కేంద్రం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గోగోయ్, కె. సురేశ్, జైరాం రమేశ్, శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే, కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్, ఎన్ సీపీ (ఎస్ పీ) ఎంపీ సుప్రియా సూలే, బీజేపీ నేత రవి కిషన్ సహా మరికొందరు నాయకులు అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎస్ పీ, వైసీపీ, జేడీయూ, ఏఐఏడీఎంకే, సీపీఎం, డీఎంకే ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

### పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలి సెషన్

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి పార్లమెంటు సమావేశాలు (వర్షకాల సమావేశాలు) జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేంద్ర సర్కార్ ను విపక్షాలు పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉంది. ఆఖరిగా ఈ ఏడాది జనవరి 31న మొదలైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ఏప్రిల్ 4న ముగిశాయి. ఆ సెషన్ లో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా అనేక బిల్లులు ఆమోదం పొందాయి.

#### ఈ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

రాబోయే వర్షాకాల సమావేశాల్లో మణిపుర్ జీఎస్టీ (సవరణ) బిల్లు 2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఐఐఎం (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, 2025, జియో హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు 2025, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు సహా పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని అధికార పక్షం యోచిస్తోంది.

# 23 నుంచి మోదీ విదేశాల పర్యటన



**న్యూఢిల్లీ, జూలై 20:** ప్రధాని మోదీ బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు యూకే, మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదరనుంది. ముందుగా ఈనెల 23, 24 తేదీల్లో ప్రధాని యూకేలో పర్యటిస్తారు. అక్కడ బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో విస్తృతస్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సంతకం చేస్తారు. యూకే పర్యటన తర్వాత మోదీ మాల్దీవులకు వెళ్తారు. అక్కడ 26న జరిగే 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు 2023లో అధికారంలోకి వచ్చాక మోదీ అక్కడికి వెళ్లడం ఇదే మొదటిసారి. గతేడాది మోదీపై, లక్షదీవులపై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో పాటు, చైనా అనుకూల వైఖరి వల్ల ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మాల్దీవులతో మెరుగైన దౌత్యసంబంధాలు, పరస్పర సహకారానికి ఈ పర్యటన దోహదపడుతుందని విదేశాంగ శాఖ భావిస్తోంది.

# ఒకే యువతిని పెళ్లాడిన అన్నదమ్ములు!

**ప్రదీప్ నేగి ప్రభుత్వ ఉద్యోగి, విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న తమ్ముడు కపిల్ నేగి**
**హట్టి తెగలో కుటుంబాలు కలిసికట్టుగా ఉండేందుకే ఈ సంప్రదాయం**
**హిమాచల్‌ప్రదేశ్‌లో దశాబ్దాలుగా పాటింపు**

**న్యూఢిల్లీ, జూలై 20:** ఇద్దరు అన్నదమ్ములు ఒకే యువతిని వివాహమాడారు...! అవును ఇది నిజమే.. అదేమిటి వారేమైనా చదువు సంధ్యలు లేనివారనుకుంటున్నారా? కానే కాదు.. చదువుకుని ఒకరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా.. మరొకరు విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నారు. మరి ఎందుకిలా..? హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఓ తెగ సంప్రదాయం ఇది. ఆ రాష్ట్రంలోని సిర్మార్ జిల్లా షిలాయి గ్రామంలో ఈ వివాహం జరిగింది. ఇక్కడ హట్టి తెగకు చెందిన ప్రదీప్ నేగి, కపిల్ నేగి అనే ఇద్దరు అన్నదమ్ములు కున్హత్ గ్రామానికి చెందిన సునీత చౌహాన్ అనే యువతిని తమ తెగ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగిన వీరి వివాహ కార్యక్రమానికి వందలాది మంది హాజరయ్యారు. ప్రదీప్ హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వ శాఖలో పనిచేస్తుండగా, అతడి తమ్ముడు కపిల్ విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ వివాహం తమ ఇష్టపూర్వకంగానే చేసుకున్నామని ముగ్గురూ చెప్పడం విశేషం. వీరి వివాహానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా ప్రాచుర్యంలోకి వచ్చి చర్చకు దారితీసింది. ఇలా ఒకరు ఇద్దరిని వివాహం చేసుకోవడం భారత్‌లో చట్టవిరుద్ధం అయినా హిమాచల్‌ప్రదేశ్‌లో సిర్మార్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఈ సంప్రదాయం కొనసాగుతూనే ఉంది. అలాగే కిన్నూర్, లాహల్ స్పితి జిల్లాల్లో, పొరుగున ఉన్న ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కొన్నిచోట్ల ఈ విధానం ఉంది. హట్టి తెగకు చెందినవారు ఇది తమ సంప్రదాయమని చెబుతున్నారు. జోడిదారణ్ లేదా ద్రౌపది ప్రథగా ఈ సంప్రదాయాన్ని వారు పిలుస్తారు. ఇటీవలే ఈ తెగవారికి గిరిజన తెగ(ఎస్టీ) హోదా కూడా వచ్చింది. కాగా, సెంట్రల్ హట్టి కమిటీ న్యాయ సలహాదారు అయినరణ్‌సింగ్ చౌహాన్ అనే న్యాయవాది మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఈ సంప్రదాయం హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతోందని చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు కూడా దీన్ని గుర్తించిందన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనులకు రెట్టింపు జరిమానా

**వాహనాల్లో పిల్లలతో వెళ్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే బాదుడే**
**కేంద్ర చట్టంలో కొత్త ప్రతిపాదనలు**
**మెరిట్, డీమెరిట్ పాయింట్లు ఇచ్చే యోచన**
**పాయింట్ల ఆధారంగా వాహన బీమా ప్రీమియంలో హెచ్చుతగ్గులు**

**న్యూఢిల్లీ, జూలై 20:** చిన్న పిల్లలతో ప్రయాణం చేస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించే వారికి రెట్టింపు జరిమానా విధించాలని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు మోటారు వాహన చట్టంలో సవరణలను ప్రతిపాదించింది. స్కూల్ బస్సులు, విద్యార్థులను తీసుకెళ్లే ఆటోరిక్షాలు, ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు నిర్లక్ష్య డ్రైవింగ్‌ను వీడి.. బాధ్యతాయుతంగా మెలిగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు.. డ్రైవర్ల ఉల్లంఘనలపై మెరిట్, డీమెరిట్ పాయింట్ల విధానాన్ని కూడా అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. అంటే.. నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించే డ్రైవర్లకు పాజిటివ్(మెరిట్), ఉల్లంఘనులకు నెగటివ్(డీమెరిట్) పాయింట్లు ఇస్తారు. డీమెరిట్ పాయింట్లు గరిష్ఠ స్థాయికి చేరితే.. సదరు డ్రైవర్ లైసెన్సును సస్పెండ్ లేదా రద్దు చేస్తారు. మెరిట్, డీమెరిట్ పాయింట్లను బీమా ప్రీమియంతో లింక్ చేయాలనే ప్రతిపాదన కూడా తాజా ముసాయిదాలో ఉంది.

# పిల్లల బయోమెట్రిక్ బడుల్లో అప్‌డేట్

**న్యూఢిల్లీ, జూలై 20:** పాఠశాలల్లోనే పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్ చేసే ప్రక్రియను చేపట్టాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) భావిస్తోంది. 2నెలల తర్వాత విడతల వారీగా బయోమెట్రిక్ అప్‌డేట్ ప్రక్రియను చేపట్టనున్నట్టు యూఐడీఏఐ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పిల్లలకు ఐదేళ్లు వచ్చిన తర్వాత ఆధార్ లో బయోమెట్రిక్స్‌ను అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని, ఇప్పటి వరకు 7 కోట్లకు పైగా పిల్లల బయోమెట్రిక్స్ అప్‌డేట్ చేయలేదని యూఐడీఏఐ సీఈవో భువనేష్ కుమార్ తెలిపారు. 15 ఏళ్ల వయసు వచ్చిన పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్ చేయడానికి కూడా స్కూళ్లు, కళాశాలల ద్వారా ఇదే ప్రక్రియను చేపట్టాలని యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

# అహ్మదాబాద్ ప్రమాదంపై ఏఏఐబీ చెప్పిందే ఫైనల్

**పశ్చిమ దేశాల మీడియా సంస్థలకు రామ్మోహన్ సూచన**



**న్యూఢిల్లీ, జూలై 20:** పైలట్ల తప్పిదం వల్లే అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరిగిందంటూ పశ్చిమ దేశాల(అమెరికా, ఐరోపా) వార్తా సంస్థలు కథనాలను ప్రసారం చేయడాన్ని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఊహాజనితమైన వార్తా కథనాలను ప్రసారం చేయవద్దని సూచించారు. విమాన ప్రమాదాల దర్యాప్తు విభాగం(ఏఏఐబీ)పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, ఏఏఐబీ తుది నివేదిక వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రాకూడదని పేర్కొన్నారు. "విమాన ప్రమాదానికి సంబంధించి ఏఏఐబీ చెప్పిందే ఫైనల్" అని స్పష్టం చేశారు. ఏఏఐబీ తన ప్రాథమిక నివేదికను ఇప్పటికే బహిర్గతం చేసిందని కేంద్రమంత్రి గుర్తుచేశారు. "గతంలో బ్లాక్‌బాక్సులో ఏముందో తెలుసుకోవడానికి విదేశాలకు పంపాల్సి వచ్చేది. మొదటిసారిగా ఇండియాలోనే దాన్ని ఏఏఐబీ డీకోడ్ చేసింది" అని ప్రశంసించారు.

# శాంతి చర్చలకు రెడీ.. కానీ, షరతులు వర్తిస్తాయి

**తమ లక్ష్యం పూర్తి కావాలి.. అప్పుడే చర్చిస్తాం**
**స్పష్టం చేసిన రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్**



మాస్కో: ఉక్రెయిన్తో శాంతి చర్చలు జరిపేందుకు మాస్కో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంసిద్ధత వ్యక్తం చేశారు. అయితే, తమ లక్ష్యం పూర్తయ్యేంత వరకు చర్చలు జరిపేదంటూ షరతులు వర్తిస్తాయంటూ పేర్కొన్నారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఆదివారం తెలిపారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ రెండు రోజుల క్రితం చేసిన ప్రకటనతో తాము ఏకీభవిస్తున్నట్లు రష్యా తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాస్కోకు కాల్పుల విరమణకు అంగీకరించడానికి లేదా కఠినమైన ఆంక్షలను ఎదుర్కోవడానికి 50 రోజుల గడువు ఇచ్చిన కొన్ని రోజుల తర్వాత ఈలక్ష్యం అనే మాట రావడం గమనార్హం. శాంతి చర్చలను నిలిపివేస్తున్నారనే కీవ్, దాని పాశ్చాత్య భాగస్వాముల ఆరోపణలను పెస్కోవ్తో పాటు ఇతర రష్యన్ అధికారులు పదేపదే తిరస్కరించారు. ఇంతలో, ఉక్రేనియన్ నగరాలపై మాస్కో తన దీర్ఘశ్రేణి దాడులను తీవ్రతరం చేస్తూనే ఉంది. 2024లో మాదిరిగా ఒకే రాత్రిలో ఎక్కువ డ్రోన్లతో, క్షిపణులతో దాడులు పెరిగే అవకాశం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు.

'ఉక్రెయిన్ పరిష్కారాన్ని వీలైనంత త్వరగా శాంతియుత ముగింపుడు తీసుకురావాలనే తన కోరిక గురించి అధ్యక్షుడు పుతిన్ పదే పదే మాట్లాడారు. ఇది సుదీర్ఘమైన ప్రక్రియ. దీనికి కృషి అవసరం మా లక్ష్యాలను సాధించడమే మాకు ప్రధాన విషయం. మా లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయి' అని పెస్కోవ్ వెల్లడించారు. 2022 సెప్టెంబర్లో రష్యా చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్న నాలుగు ప్రాంతాల నుండి వైదొలగాలని, అప్పుడే ఏదైనా శాంతి ఒప్పందం జరుగుతుందని క్రెమ్లిన్ పట్టుబట్టింది. కానీ పూర్తిగా స్వాధీనం చేసుకోలేదు. నాటోలో చేరడానికి ఉక్రెయిన్ తన ప్రయత్నాన్ని విరమించుకోవాలని, దాని సాయుధ దళాలపై కఠినమైన పరిమితులను అంగీకరించాలని కూడా కీవ్ కోరుకుంటోంది. రష్యాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జులై 14న అధిక సుంకాల పేరుతో బెదిరించారు. ఉక్రెయినకు పునరుజ్జీవింపబడిన స్టెప్టోను ప్రకటించారు. యుద్ధాన్ని ముగించే లక్ష్యలతో జరిగిన చర్చలు విఫలమైన తర్వాత నెలల తరబడి నిరాశ చెందిన తరువాత మాస్కో పట్ల తన వైఖరిని ట్రంప్ కఠినతరం చేసిన విషయం తెలిసిందే.

# కావడి యాత్రలో ఆరుగురు యాత్రికుల మృతి

**టికెట్ అడిగినందుకు ఓ సీఆర్‌పీఎఫ్ జవానుపై యాత్రికుల దాడి**



**ముజఫరాబాద్/హరిద్వార్, జూలై 20:** కావడి యాత్రలో భక్తుల రద్దీ పెరగడంతో జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు భక్తులు మరణించారు. ఇరవైకి పైగా భక్తులు గాయపడ్డారు. యాత్ర 23న ముగుస్తుండడంతో యాత్రలో ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాత్ర ప్రధాన మార్గాలైన ఢిల్లీ- డెహ్రాడూన్ రహదారి, గంగా కాలువ రోడ్డు భక్తులతో నిండిపోయాయి. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ నుంచి పవిత్ర గంగా జలాలతో వస్తున్న వేల మంది భక్తులకు ముజఫరాబాద్‌లో యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించి ఆహ్వానించారు. కావడి యాత్రకు అప్రతిష్ఠపాలు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మీర్జాపుర్ రైల్వేస్టేషన్‌లో ఓ సీఆర్‌పీఎఫ్ జవానుపై కావడి యాత్రికులు దాడి చేశారు. బ్రహ్మపుత్ర రైలు ఎక్కిన యాత్రికులను జవాను టికెట్ అడగడంతో వారు అతడిపై దాడికి పాల్పడ్డారు. ప్లాట్‌ఫారంపై పడిపోయిన జవానుపై ప్రయాణికులందరి ముందే పిడిగుద్దులు కురిపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. రైల్వే భద్రత దళం (ఆర్పీఎఫ్) సిబ్బంది వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు. మరోవైపు, ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ జిల్లాలో ఢిల్లీ-హరిద్వార్ జాతీయ రహదారిపై అకారణంగా గొడవలకు దిగి రోడ్డును బారికేడ్లతో మూసివేసిన రెండు వేరు వేరు ఘటనల్లో నలుగురు కావడి యాత్రికులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 జూలై
2025



# మహిళలూ.. ఈ యూరినరీ ఇన్ఫెక్షన్లతో జాగ్రత్త..!

వయసు పెరిగే కొద్ది అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా మహిళలకు మూత్ర కోశ మార్గాలలో వచ్చే ఇన్ఫెక్షన్ ప్రమాదకరమైనదనే చెప్పాలి. చాలా సందర్భాలలో UTIలు మూత్రాశయానికి మాత్రమే పరిమితం అవుతాయి. అత్యంత బాధాకరమైన నొప్పిని పంటిబిగువన భరిస్తూనే చికిత్స విషయంలో నిర్లక్ష్యం వహిస్తుంటారు అధికమంది స్త్రీలు. కానీ సరైన మందులతో ఈ సమస్యను నయం చేసుకోవచ్చు. ఈ విషయంలో అప్రమత్తం కాలేదంటే మాత్రం ఇన్ఫెక్షన్ మూత్రపిండాలకు వ్యాపిస్తుంది. ఆ తర్వాత పరిస్థితి అత్యంత దారుణంగా మారుతుంది. కాబట్టి, ప్రారంభ దశలోనే UTIలను గుర్తించినట్లయితే సమస్య త్వరగా పరిష్కారమవుతుంది. మూత్ర నాళ ఇన్ఫెక్షన్‌ను ఈ కింది సంకేతాల ద్వారా గుర్తించండి.

**మూత్ర విసర్జన చేయాలనే కోరిక పెరగడం**

తక్కువ మూత్రం వచ్చినప్పటికీ అకస్మాత్తుగా, తరచుగా మూత్ర విసర్జన చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. చాలా మంది దీనిని ఓవర్ హైడ్రేషన్ లేదా ఆందోళనగా పొరబడతారు. కానీ తరచుగా మూత్ర విసర్జన చేయాలనే కోరిక UTI కారణంగా వస్తుంది. ఇది మూత్రాశయ పనితీరు సరిగాలేదని చెప్పే సంకేతం అని భావించాలి.

**అసాధారణ అలసట**

స్పష్టమైన కారణం లేకుండా మీరు అసాధారణంగా అలసిపోయినట్లు లేదా శక్తి తక్కువగా ఉన్నట్లు అనిపిస్తే అది UTI కి సంకేతం కావచ్చు. తక్కువ-గ్రేడ్ UTI వంటి తేలికపాటి ఇన్ఫెక్షన్లు కూడా రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తాయి. ఇది అలసటకు కారణమవుతుంది.

**బలమైన వాసన కలిగిన మూత్రం**

మూత్రం మురికిగా కనిపించినప్పుడు లేదా ఘాటైన, అమ్మోనియా లాంటి వాసన కలిగి ఉన్నప్పుడు జాగ్రత్తగా పరిశీలించండి. నొప్పి లేదా మంట అనుభూతి చెందక ముందే ఈ మార్పు సంభవించవచ్చు.

**పెల్విక్ అసౌకర్యం లేదా ఒత్తిడి**

పొత్తి కడుపు లేదా పెల్విక్ ప్రాంతంలో తేలికపాటి నొప్పి లేదా భారంగా అనిపిస్తున్నప్పటికీ మహిళలు తరచుగా ఈ సూక్ష్మ సంకేతాన్ని విస్మరిస్తారు. దీనిని ఋతుక్రమంలో వచ్చే మార్పుల వల్ల కలిగే నొప్పులు లేదా ఉబ్బరం అని తప్పుగా భావిస్తారు.

**తేలికపాటి వెన్నునొప్పి**

నడుము దిగువ భాగంలో, ముఖ్యంగా మూత్రపిండాల దగ్గర నిరంతర నొప్పి యూటీఐకు సంకేతం. ఎగువ మూత్ర నాళాన్ని ఇన్ఫెక్షన్ ప్రభావితం చేస్తుందని అర్థం చేసుకోవాలి. ఈ లక్షణం ఉంటే వెంటనే చికిత్స తీసుకోవాలి. లేకపోతే మూత్రపిండాలు ఇన్ఫెక్షన్ కు గురయ్యే ప్రమాదముంది.



# రోజూ ఒక కప్పు సోయాబీన్‌ను ఉడకబెట్టి తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఆరోగ్యకరమైన ఆహారాలు తినేందుకు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ సాయంత్రం అయిందంటే చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకే ఆసక్తిని చూపిస్తుంటారు. కానీ సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో ఆరోగ్యకరమైన ఆహారాలనే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు, శక్తి లభించడంతోపాటు రోగాలను తగ్గించుకోవచ్చు. ఇక అలాంటి ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. సాధారణంగా వీటిని చాలా మంది తినరు. కానీ అవి అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటాయి. సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి కాస్త పోపు వేసి గుడాల (గుగ్గిళ్ల) మాదిరిగా చేసుకుని తినవచ్చు. దీంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

**పోషకాలు అధికం..**

సోయాబీన్స్‌ను 100 గ్రాముల మోతాదులో ఉడకబెట్టి తింటే సుమారుగా 170 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 18 గ్రాములు, కొవ్వులు 9 గ్రాములు, పిండి పదార్థాలు 6 గ్రాములు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్, మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, మెగ్నీషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు సోయాబీన్ ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. సోయాబీన్స్‌లో వృక్ష సంబంధమైన ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. దీంతో కండరాలకు శక్తి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

సోయాబీన్‌లో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే శరరీంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి సోయాబీన్ ఎంత గానో మేలు చేస్తుంది. సోయాబీన్ గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సోయాబీన్‌ను తింటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. షుగర్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**

సోయాబీన్‌లో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీంతో వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు పెళుసుగా మారి సులభంగా విరగకుండా దృఢంగా ఉంటాయి. ఎముకలు గుల్లబారిపోవడం తగ్గుతుంది. 45 ఏళ్లు దాటిన మహిళలు మెనోపాజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. కానీ సోయాబీన్‌ను తింటే వారి ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఆ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం బయట పడవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

సోయాబీన్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజువారి ఆహారంలో సోయాబీన్‌ను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. సోయాబీన్‌లో ఐసోఫ్లేవోన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# భోజనం చేసిన వెంటనే ధూమపానం.. ఇలా చేస్తే రిస్క్‌లో పడ్డట్టే..

భోజనం తరువాత కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తెలియక చేసే కొన్ని పనుల వల్ల హాని తప్పదని హెచ్చరిస్తున్నారు. నిపుణులు చెప్పే దాని ప్రకారం, భోజనం చేయగానే పడుకోవడం లేదా కాఫీ తాగడం, సిగరెట్ తాగడం వంటివి అస్సలు చేయకూడదు

కడుపు నిండా తిన్నాక లైట్‌గా కునుకు రావడం సహజం. అయితే, నిద్రొస్తున్నట్టు ఉంది కదా అని అలా పడుకుండి పోతే ఇబ్బందులు మొదలవుతాయి. ముఖ్యంగా కడుపులోని యాసిడ్స్ పైకివచ్చి ఉక్కిరిబిక్కిరయ్యే అవకాశం ఉంది. గుండెలో మంటగా అనిపించొచ్చు. కాబట్టి, తినగానే పడుకోకూడదు. తప్పదనుకుంటే మాత్రం కాస్త శరీరం పైభాగం ఏటవాలుగా పెట్టి రెస్టు తీసుకోవాలి.



కొందరికి భోజనం చేశాక సిగరెట్ తాగే అలవాటు ఉంటుంది. ఇలా చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుందని భావిస్తుంటారు. అయితే, ధూమపానంతో అనేక హానికారక పదార్థాలు శరీరంలోకి చేరతాయి. ఈ అలవాటు కచ్చితంగా జీర్ణక్రియకు అడ్డుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆహారం నెమ్మదిగా జీర్ణం అయ్యి చివరకు ఎసిడిటీ కూడా రావొచ్చని హెచ్చరిస్తున్నారు. ఆహారం తరువాత ఒక్క సిగరెట్ తాగినా పది రెట్లు అధికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి భోజనం తరువాత సిగరెట్ జోలికి వెళ్లకుండా ఉండటమే మంచిది.

భోజనం తరువాత నడక మంచిదని చెబుతున్నారు. ఇది కొంత వరకూ వాస్తవమే. భోజనం చేశాక అలా నెమ్మదిగా నాలుగు అడుగులు వేస్తే జీర్ణ క్రియ వేగవంతం అవుతుంది. సాధారణంగా భోజనం తరువాత జీర్ణవ్యవస్థకు రక్త ప్రసరణ పెరుగుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు ఇది




అవసరం. అయితే, తిన్న తరువాత వేగంగా నడక లేదా ఇతర కసరత్తులు మొదలు పెడితే కండరాలు క్రియాశీలకమవుతాయి. వాటికి రక్త ప్రసరణ పెరిగి జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి, తిన్న తరువాత 20 నుంచి 30 నిమిషాల పాటు కుదురుగా ఓ చోట ఉండటం మంచిది.

మరి కొందరికి భోజనం తరువాత టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఇది కూడా తప్పని నిపుణులు చెబుతున్నారు. భోజనం తరువాత కాఫీ, టీ తాగితే శరీరం ఆహారంలోని ఐరన్‌ను పూర్తిగా తీసుకోలేదు. దీంతో, ఐరన్ లోపం తలెత్తుతుంది. కాబట్టి, రక్తహీనతతో బాధపడేవారు భోజనం తరువాత టీ, కాఫీలు అస్సలు తాగకూడదు.

ఇక కొందరు భోజనం తరువాత స్నానం చేస్తే రిలాక్స్‌గా ఉంటుందని భావిస్తారు. ఇదీ పొరపాటేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్నానం కారణంగా చర్మానికి రక్త ప్రసరణ పెరిగి జీర్ణప్రక్రియలకు తగినంత రక్తం అందదు. దీంతో, ఆహారం త్వరగా జీర్ణం కాక ఇబ్బంది పడాల్సి వస్తుంది. కాబట్టి, భోజనం తరువాత ఇలాంటి పనులను ఎట్టి పరిస్థితులోనూ చేయొద్దని నిపుణులు చెబుతున్నారు.

# ఆ అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లకు నెయ్యి విషంతో సమానమట..!



భారతీయ వంటకాల్లో చాలావరకు నెయ్యితో చేసేవే ఉంటాయి. స్వీట్స్ నుంచి టిఫిన్స్ వరకు ప్రతీది నెయ్యితో తినేవాళ్లు ఎక్కువగా ఉంటారు. నెయ్యితో ఆహారానికి అదనపు రుచి వస్తుంది. పప్పు, పచ్చడి, చపాతీ ఇలా ఏదైనా సరే నెయ్యి లేకుండా తినేందుకు చాలామంది ఇష్టపడరు. వాస్తవానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. కానీ కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు మాత్రం నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆ అనారోగ్య సమస్యలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..

వాస్తవానికి నెయ్యిలో ఎన్నో పోషకాలుంటాయి. నెయ్యి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అందాన్ని కూడా పెంచుతుంది. అయితే గుండె, మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా వాడొద్దని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే నెయ్యిలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు.

అదేవిధంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా నెయ్యిని తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలతో బాధపడుతున్నవారు నెయ్యిని ఎక్కువగా తినకూడదని అంటున్నారు. జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యిని ఎక్కువగా తింటే ఆ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయని హెచ్చరిస్తున్నారు.

రక్తపోటు (బీపీ) సమస్యలు ఉన్నవాళ్లు కూడా నెయ్యిని దూరం పెట్టాలని నిపుణలు సలహా ఇస్తున్నారు. నెయ్యిలోని కొవ్వు ఆమ్లాలు రక్తపోటును పెంచుతాయని చెబుతున్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సమస్యలు ఉన్నప్పుడు నెయ్యిని తినకపోవడమే మంచిదని అంటున్నారు.

ఇక అధిక బరువు ఉన్నవాళ్లు, బరువు తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. నెయ్యి ఎక్కువగా తింటే మరింత బరువు పెరిగిపోతారని నిపుణులు అంటున్నారు. నెయ్యిలో కాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని, అందువల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

మధుమేహం సమస్య ఉన్నవాళ్లు కూడా నెయ్యికి దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో ఉండే కొవ్వుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి షుగర్ పేషెంట్స్ నెయ్యికి దూరంగా ఉండాలని అంటున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
21 జూలై
2025



# భారత్-పాక్ మ్యాచ్ రద్దు!




## పాకిస్తాన్‌తో మ్యాచ్ బాయికాట్ చేసిన భారత మాజీ క్రికెటర్లు వరల్డ్ చాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ టోర్నీ

బర్మింగ్హామ్: ఇంగ్లండ్ వేదికగా వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్-2025) టోర్నీ జరుగుతోంది. ఈ టోర్నీలో పలు దేశాలకు చెందిన మాజీ క్రికెటర్లు అడుతున్నారు. భారత జట్టుకు మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్. నాయకత్వం వహిస్తున్నాడు. అయితే ఆదివారం బర్మింగ్ హామ్ లోని ఎడ్జ్ బాసన్ మైదానంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరగాల్సి ఉంది. కానీ, టీమిండియా మాజీ క్రికెటర్లు పాక్తో ఆడేందుకు విముఖత చూపారు. మ్యాచ్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో ఆదివారం భారత్ రాంపియన్స్. పాకిస్తాన్ ఛాంపియన్స్ మధ్య జరగాల్సిన బోర్న్ అరంబోవు మ్యాచ్ రద్దు అయింది. ఈ విషయాన్ని డబ్ల్యూసెల్ నిర్వాహకులు ఆదివారం ఉదయం వెల్లడించారు. అభిమానులు ఎవరూ స్టేడియం వద్దకు రాచౌర్లని టికెట్ డబ్బులకు పూర్తిగా దీపండి చేస్తామని వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే మ్యాచ్ రద్దు అయినందుకు అభిమానులకు క్షమాపణలు కూడా తెలిపారు. కాగా, సహస్రం ఉగ్రదాడి తర్వాత భారత కె బోరు కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిగించే ఎలాంటి క్రికెట్ మ్యారీచ్లు అడబోమని ఐసీసీ టోల్లో తప్ప మిగతా టోర్నీల్లో వారితో అసలు క్రికట్ అడబోమని భారత క్రికెట్ బోర్డు ఇప్పటికి స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వరల్డ్ ఛాంపియన్ అఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా ఆదివారం చిరకాల ప్రత్యర్ధులు భారత్-పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు. రంగం సిద్ధమైంది. దీంతో సోషల్ మీడియా వేది కగా ఈ టోర్నెపై విమర్శలు వెల్లువెత్తాయి. పాక్ తో మ్యాచ్ ఆడేందుకు మాజీ క్రికెటర్లకు ఎవరు అనుమతి ఉద్యారంటూ ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు శిఖర్ రావన్, హర్భజన్ సింగ్ , సురేశ్ రైనా ఆర్ఫాన్ పలాన్ యూన పఠాన్ తదితరులు పాకిస్తాన్ మ్యాచ్ నుంచి తప్పుకున్నారు.

**పాక్తో ఆడనని ముందే స్పష్టం చేశా: ధావన్**



పాకిస్తాన్తో తాను మ్యాచ్ ఆడేది లేదని ముందే డబ్ల్యూసీఎల్ నిర్వాహకులకు స్పష్టం చేశానని టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ వెల్లడించాడు. మే 11వ తేదినే లీగ్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినట్లు మెయిల్ స్క్రీన్షాట్లను రావన్ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ టోర్నీలో పాకిస్తాన్తో ఆడకూడదని ముందే నిర్ణయించుకున్నా. ఇప్పటికీ అదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నా. నాకు నా దేశమే ముఖ్యం. మాతృదేశం కంటే ఏదీ ఎక్కువ కాదు.. జై హింద్ అంటూ శిఖర్ తన ఇన్స్టాగ్రామ్ స్టోరీస్లో పోస్ట్ పెట్టాడు.

## నాకు దక్కిన గొప్ప గౌరవం

**లండన్:** భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న టెస్టు సిరీస్‌ను అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీగా పిలుచుకుంటున్నారు. అయితే దిగ్గజ సచిన్ పేరు పక్కన తన పేరు చూసి గర్వంగా భావించినట్టు అండర్సన్ తెలిపాడు. 'క్రికెట్‌లో సచిన్ ఓ దిగ్గజ ఆటగాడు. అలాంటి క్రికెటర్‌తో కలిసి ట్రోఫీని పంచుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. నిజానికి నేను అతడితో సరితూగగలనా? అని కూడా మనసులో అనుకున్నా. కానీ మన పేరుతో ట్రోఫీని నిర్వహించడమే చాలా గొప్ప విషయం. అది కూడా సచిన్ సరసన నాకు స్థానం దక్కడం ఎనలేని సంతోషాన్నిచ్చింది. చిన్నప్పటి నుంచి అతడి ఆటను చూసి పెరిగాను. ప్రత్యర్థిగానూ ఆడా' అని అండర్సన్ వివరించాడు.




## సెమీస్లోకి కోనేరు హంపి

**వైశాలీ పరాజయం.. ఫిడే మహిళల ప్రపంచకప్ చెస్**



బతుమి (జార్జియా): ఫిడే మహిళల ప్రపంచకప్ టోర్నీలో భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సెమీఫైనల్కు చూసుకెళ్లింది. రైనా క్రీడాకారిణి యుజిన్ సాంగ్తో జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో భారత వం. 1 కోనేరు హంపి 1.5-0.5 తేడాతో విజయం సాధించింది శనివారం తొలి గేమ్ ను దక్కించుకున్న హంపి అది వారం జరిగిన రెండో గేమ్ను మాత్రం డ్రాగా ముగించింది. అయినా ఆమెకు విజయం వరించింది. ఈ గెలుపుతో హంపి కొత్త చరిత్ర సృష్టించింది. వీడే మహిళల ప్రపంచకప్లో సెమీస్లో ప్రవేశించిన తొలి భారత మహిళా ప్లేయర్గా దికార్డు సాధించింది. ఇక సె మాన ప్రత్యర్థి ఎదురుకానుంది ఇక్కడగిన గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలీ 0.5-1.5 తేడాతో టాప్ సీడ్ చైనా సియర్ సం మరోక్వార్టర్ ఫైనల్లో భారతయున జాంగ్ (చైనా) చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి గేమ్ను డ్రా చేసుకున్న వైశాలి ఆదివారం జరిగిన రెండో గేమ్ లో మాత్రం ఓడిపోయింది.

## 2031 వరకు ఇంగ్లండ్లోనే డబ్ల్యూటీసీ ఫైనల్స్



**దుబాయ్:** ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్స్పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుం ది. ఇప్పటికే మూడుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్స్ కు ఆతిథ్యం ఇచ్చిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ)కే మళ్లీ ఆతిథ్య హక్కులు అప్పగించింది. 2027, 2029, 2081 వరుసగా మూడు టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్స్ ఇంగ్లండ్ లోనే జరుగుతాయని ఐసీసీ ఆదివారం వెల్లడించింది. గత మూడు ఎడిష నలో ఇంగ్లండ్ బోర్డు విజయవంతంగా ఫైనల్స్ కు నిర్వహించింది. 2021, 2023, 2025 ఎడిషన్లలో ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఫైనలక్కు ప్రేక్షకుల నుంచి కూడా విశేష స్పందన వచ్చింది. ఐదు రోజుల ఆటను చూసేందుకు ప్రేక్షకులు భారీగా తరలి వచ్చారు. ఈసీబీ కూడా చాలా పకడ్బందీగా ఈ మ్యాచ్లను నిర్వహించింది. ఇవన్నీ పరిగణలోకి తీసుకున్న ఐసీసీ మళ్లీ ఇంగ్లండ్ కీ మొగ్గు చూపించింది. డబ్ల్యూటీసీ ఫైనల్ను ఆతిథ్యం ఇవ్వాల నుకున్న బీసీసీఐకి మాత్రం మళ్లీ నిరాశే మిగిలింది. డబ్ల్యూటీన్ తొలి ఎడి షన్లో న్యూజిలాండ్, రెండో ఎడిషన్లో ఆస్ట్రేలియా, మూడో ఎడిషన్లో దక్షిణాఫ్రికా విజేతలుగా నిలిచాయి. మొదటి రెండు ఎడిషన్లలో ఫైనల్లోకి ప్రవేశించిన భారత్కు నిరాశే మిగిలింది. రెండుసార్లు కూడా రన్నరప్తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.



## టీమిండియాకు షాక్!

### ఆకాశ్ దీప్, అర్షదీప్ కు గాయాలు

### యువ పేసర్ అన్షుల్ కంబోజుకు పిలుపు

మాంచెస్టర్: మరో రెండు రోజుల్లో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ప్రారంధానికి ముందు టీమిండియాకు భారీ షాక్ తగిలింది. బర్మింగ్ హామ్ టెస్టులో అద్భుత బౌలిం గితో టీమిండియాను గెలిపించిన స్టార్ పేసర్ ఆకాశ్ దీప్ పాటు మరో కీలక పేసర్ అర్ష దీప్ సింగ్ గాయాల బారిన పడ్డారు. ఇటీవల లార్డ్స్ టెస్టులో ఓటమిపాలై ఐదు మ్యాచ్ల సిరీస్లో 1-2తో వెనుకబడిపోయిన టీమిండియాకు మాంచెస్టర్ టెస్టు చాలా కీలకంగా మారింది. సిరీస్లో నిల వాలంటే ఈ నాలుగో టెస్టులో తప్పక గెలవాల్సిందే. కానీ, ఈ మ్యాచ్లో కీలక పేసర్లు ఆకాశ్ దీప్, అర్షదీప్ సేవలను టీమిండియా కోల్పోనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. భారత స్క్వాడ్లోకి యువ పేసర్ ఆనల్ కంబోజ్ను చేర్చి నట్లు సమాచారం. అయితే లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆకాశ్ దీప్ గాయపడగా... తాజాగా నాలుగో టెస్టు కోసం ప్రాక్టీస్ సందర్భంగా ఆర్ దీప్ చేతి వేలికి గాయమైంది. అతడు పూర్తిగా కోలుకోవడానికి ఇంకా కొన్ని రోజుల సమయం పడుతుందని సమాచారం, దీంతో ఆర్షదీప్ మాంచెస్టర్ టెస్టుకు అందుబాటులో ఉండటం అనుమానమే. ఒకే సారి ఇద్దరు పేసర్లు గాయపడటంతో భారత సెలక్టర్లు యువ ఫాస్ట్ బౌలర్ కంబోజ్కు పిలుపునిచ్చారు. అతడు భారత్ నుంచి ఇంగ్లండ్ కు ప్రయాణమైనట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఇంగ్లండ్ లయన్స్ జరి గిన అనధికారిక టెస్టు సిరీస్లో అన్షుల్ కంబోజ్ భారత్-ఎ జట్టు తరపున ఆడాడు. ఈ సిరీస్లో కంబోజ్ మెరుగైన ప్రద ర్శన చేశాడు. మూడు ఇన్నింగ్స్లో ఐదు వికెట్లు పడగొ ట్టాడు. అంతేకాకుండా బ్యాటింగ్లోనూ అజేయ అర్థ శతకంతో రాణించాడు. ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్ కు ప్రాతినిథ్యం వహించిన అన్షుల్ ఆల్ రౌండ్ ప్రదర్శ నతో ఆకట్టుకున్నాడు. ఇక నాల్గో నాల్గో టెస్టులో బుమ్రా ఆడుతు న్నాడో లేదో ఇంకా స్పష్టం కాలేదు. ఈ నేపథ్యంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్ మాంచెస్టర్ టెస్టులో భారత తుది జట్టులో చోటు దక్కించుకున్నా ఆశ్చర్యంలేదు.

## టెస్టు సిరీస్‌కు నితీశ్ దూరం



**మాంచెస్టర్:** ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు ఆరంభానికి ముందే భారత జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ మోకాలి గాయం కారణంగా మిగిలిన రెండు టెస్టులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఆదివారం అతడు జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా మోకాలికి గాయమైంది. స్కానింగ్‌లో లిగమెంట్ దెబ్బతిన్నట్టు తేలడంతో సిరీస్‌లో అతడు ఆడేది సందేహంగా మారింది. అయితే నితీశ్ గాయంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటించలేదు. తొలి టెస్టులో ఆడని నితీశ్‌కు ఆ తర్వాత రెండు టెస్టుల్లో చోటు కల్పించారు. అయితే లార్డ్స్ టెస్టులో 3 వికెట్లు, 43 పరుగులతో ఫర్వాలేదనిపించాడు.

## జింబాబ్వే హ్యాట్రిక్ ఓటమి

**7 వికెట్లతో దక్షిణాఫ్రికా ఘన విజయం**



హరారే: టీ20 ట్రై సిరీస్లో ఆతిథ్య జింబాబ్వే జట్టు హ్యాట్రిక్ ఓటమిని చవి చూసింది. ఆదివారం హరారే వేదికగా జరిగిన మ్యాచ్లో న్యూజిలాండ్ 7 వికెట్ల . ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. ఈ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియన్ బన్నెట్ (61బీ 43 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సు) దూకుడైన హాఫ్ సెంచరీతో జింబాబ్వేను ఆదుకున్నాడు. అనంతరం స్వల్ప పరుగుల ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 22 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. అనంతరం రుబిన్ హెర్మాన్ (63, 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సు), కెప్టెన్ రూసీ వాన్ డర్ డుస్సెన్ (52 నాటౌట్, 41 బంతుల్లో 6 పోర్టు) అర్థ శతకాలతో చెలరేగడంతో సఫారీ జట్టు 17.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





## పవన్ కళ్యాణ్ కి జోడిగా రాశిఖన్నా

పుష్కరకాలంగా కెరీర్ ని కొనసాగిస్తున్న కథానాయిక రాశీ ఖన్నా. ఇప్పటివరకూ ఆమెకు అగ్ర కథానాయకుడు పవన్కల్యాణ్ కలిసి నటించే అవకాశం దక్కలేదు. 'ఉస్తాద్ భగత్సింగ్'తో ఆ అవకాశాన్ని సొంతం చేసుకొంది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్సింగ్'. ఇందులో శ్రీలీల ఓ కథానాయికగా నటిస్తోంది. ఇద్దరు కథానాయికలకి చోటున్న ఈ కథలో మరో పాత్ర కోసం రాశీ ఖన్నాని ఎంపిక చేసుకున్నారు. ఇప్పటికే ఆమె సెట్లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం హైదరాబాద్లో ఈ సినిమా చిత్రీకరణ సాగుతోంది. పవన్కల్యాణ్ తోపాటు, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. విజయవంతమైన 'గబ్బర్సింగ్' తర్వాత పవన్కల్యాణ్ – హరీశ్శంకర్ కలయికలో రూపొందుతున్న చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## అందాల బేబమ్మ రొమాంటిక్ ఫోజ్

'ఉప్పెన' సినిమాతో చిన్న వయసులోనే హీరోయిన్గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. హీరోయిన్గా మొదటి సినిమాతోనే సూపర్ హిట్ దక్కడంతో ఇండస్ట్రీలో ఈమె పేరు మారుమ్రోగింది. అంతకు ముందు బాల నటిగా చేసినా, కమర్షియల్ యాడ్స్లో చేసినా కూడా రాని గుర్తింపు ఉప్పెన సినిమాతో కృతి శెట్టి దక్కించుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ కృతి శెట్టి సొంతం అంటూ చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉండేవారు. మొదటి సినిమాలో పద్దతైన లంగా ఓనీ, చుడీదార్లో కనిపించిన శృతి శెట్టి ఆ తర్వాత కూడా అదే తరహా పాత్రలను దక్కించుకుంది. మెల్ల మెల్లగా స్కిన్ షో చేస్తూ అందాల ఆరబోత చేస్తూ వచ్చింది. కృతి శెట్టి ఇండస్ట్రీలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంది. ఉప్పెన హిట్ కారణంగా కృతికి అర డజను సినిమాల్లో ఆఫర్లు దక్కాయి. మొదట్లో వరుసగా సినిమాలు హిట్ అయ్యాయి. కానీ తెలుగులో మాచర్ల నియోజకవర్గం నుంచి మొదలుకుని వరుసగా ఫ్లాప్స్ చవిచూస్తూ వచ్చింది. దాంతో కృతి శెట్టికి తెలుగులో ఆఫర్లు తగ్గాయి. ఆమెకు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఉంది, అంతే కాకుండా ఆమెకు సోషల్ మీడియాలో తెలుగు వారి నుంచి మంచి ఫాలోయింగ్ ఉంది. కానీ అందాల బేబమ్మకు టాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ నుంచి ఆఫర్లు కనుమరుగు అయ్యాయి. కస్టడీ తర్వాత కృతి శెట్టి ఆఫర్లు తగ్గాయి. గత ఏడాది మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్గా నిలిచింది. టాలీవుడ్ లో ఆఫర్లు తక్కువ కావడంతో కృతి శెట్టి లక్కీగా తమిళ్, మలయాళ సినిమాల నుంచి ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన మలయాళ మూవీ ఏఆర్ఎం తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈమె చేతిలో ఏకంగా మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. వాటిల్లో ఖచ్చితంగా రెండు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటాయి అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో కృతి శెట్టి రెగ్యులర్గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన రెడ్ టాప్, బ్లూ జీన్స్ ఔట్ ఫిట్ కృతి శెట్టి మరింతగా మెరిసేలా చేస్తుంది అనడంలో సందేహం లేదు. క్యూట్ బ్యూటీ కాస్త ఈ రొమాంటిక్ ఫోజ్లో చూపు తిప్పనివ్వడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.





## రష్మిక జీవితంలో కొత్త మలుపు

రష్మిక జీవితంలో ఊహించని మలుపును చూడబోతున్నాం. త్వరలోనే ఈ భామ ఎంటర్ ప్రెన్యూర్ కాబోతోంది. బాలీవుడ్ టాలీవుడ్ లో ఇప్పటికే చాలా మంది కథానాయికలు ఎంటర్ ప్రెన్యూర్లుగా ఎదుగుతున్నారు. ఇప్పుడు వారి బాటలోనే రష్మిక కూడా అనూహ్యమైన స్టెప్ తీసుకుంటోంది. రష్మిక త్వరలోనే వ్యాపార రంగంలో అడుగుపెట్టబోతోంది. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునేందుకు ఈ కూర్గ్ (కన్నడ) బ్యూటీ ప్రయత్నాలు ప్రారంభించిందని తెలుస్తోంది. అయితే రష్మిక ప్రారంభించబోయే వ్యాపారం ఏమై ఉంటుంది? అంటే దానికి ఇంకా ఎలాంటి సమాధానం లేదు. చాలా మంది అగ్ర కథానాయకలు వస్త్ర వ్యాపారంలో ఉన్నారు. రకరకాల ఫ్యాషన్ లేబుల్స్ ప్రారంభించి భారీగా లాభాలార్జిస్తున్నారు. దీపిక పదుకొనే, సోనమ్ కపూర్, ఆలియా భట్ వంటి ప్రముఖులు ఫ్యాషన్ రంగంలో రాణిస్తున్నారు. ఇప్పుడు రష్మిక కూడా అదే బాటను అనుసరిస్తోందా? లేక ఏదైనా ఇతర రంగాల్లో అడుగుపెడుతుందా? అన్నది వేచి చూడాలి. రష్మిక తన జీవితంలో కొత్త మలుపు గురించి ప్రస్థావిస్తూ....తాను త్వరలో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టబోతున్నట్లు వెల్లడించింది. ఈ రోజు నేను చాలా చాలా ముఖ్యమైన దాని కోసం షూటింగ్ చేయబోతున్నాను.. నువ్వు చెప్పినట్టే నేను ప్రారంభించబోయే వ్యాపారానికి సంబంధించిన షూట్ చేసాను! అని తన మామ్ కి రష్మిక వెల్లడించింది. ఈ సందర్భంగా తన తల్లి గురించి ప్రస్థావించిన రష్మిక.. అమ్మ ఎప్పుడూ ముందుగా తెలుసుకుంటుంది.. అని చెప్పింది. తన మనసులో ఆలోచనలను తన మాతృమూర్తి ముందే తెలుసుకున్న విషయాన్ని పేర్కొంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... రష్మిక తదుపరి %-%పుష్ప 3%-%లో నటించాల్సి ఉంటుంది. అంతకంటే ముందే రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో %-%ది గర్ల్ ఫ్రెండ్%-% అనే లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో కనిపించనుంది. అటు బాలీవుడ్ లోను పలు చిత్రాల్లో నటిస్తోంది.

## ఓవర్ నైట్ స్టార్డం.. ఈమె కొత్త నేషనల్ క్రష్

ఒకప్పుడు సినిమాలు హిట్ అయితే హీరోయిన్స్కి సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కించుకున్న తర్వాత హీరోయిన్స్ అవుతున్నారు. సినిమాలు హిట్ అయ్యి ఓవర్ నైట్లో స్టార్స్ అయిన హీరోలు, హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఈమధ్య కనిపిస్తున్నారు. హీరోలు, హీరోయిన్స్ స్టార్డం దక్కించుకోవడంకు చాలా కష్టపడాల్సి వస్తుంది. కానీ తాజాగా అహన్ పాండే, అనీత్ పడాలు ఓవర్ నైట్లో స్టార్డం దక్కించుకున్నారు. వీరు నటించిన 'సయ్యారా' సినిమా గత శుక్రవారం విడుదల అయింది. ఒక్క శుక్రవారం వీరి జాతకాన్ని మార్చేసింది. మొన్న శుక్రవారం నుంచి వీరి గురించి జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది.చుంకీ పాండే ఫ్యామిలీ హీరో అయిన అహాన్ పాండే నటుడిగా భలే ఎంట్రీ దక్కించుకున్నాడు. ఇకపై అతడు బాలీవుడ్లో మోస్ట్ వాంటెడ్ లవ్ ఫిల్మ్స్ యంగ్ హీరో కావడం ఖాయం. లవ్ సినిమాలు అంటే ఇక మీదట అహాన్ పాండే గుర్తుకు రావాల్సిందే. సినిమాలో అతడి లుక్తో పాటు, నటన కూడా బాగుంది. అందుకే అతడు ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు. ఇక హీరోయిన్ అనీత్ పడా సైతం ఓవర్ నైట్ స్టార్ అయింది. ప్రస్తుతం హిందీ ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల సినీ ప్రేక్షకులు, ఫిల్మ్ మేకర్స్ అనీత్ గురించి మాట్లాడుకుంటున్నారు. దాంతో ఈమె ఓవర్ నైట్లో స్టార్డం దక్కించుకోవడం మాత్రమే కాకుండా కొత్త నేషనల్ క్రష్గానూ మారింది. 22 ఏళ్ల అనీత్ పడ్డా ఇండస్ట్రీలో సయ్యారా సినిమాతో అడుగు పెట్టిందని చాలా మంది అనుకుంటున్నారు. కానీ సయ్యారా కంటే ముందు అనీత్ పడ్డా సలాం వెంకీ సినిమాలో నటించింది. ఆ సినిమాలో పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. అంతే కాకుండా బిగ్ గర్ల్స్ డోంట్ క్రై అనే వెబ్ సిరీస్లో నటించింది. అది కూడా అనీత్ కి నటిగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. దాంతో ఆఫర్లు పెద్దగా రాలేదు. లక్కీగా వచ్చిన సయ్యారా సినిమాలో ఆమె తనను తాను నిరూపించుకుంది. వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకున్న అనీత్ పడ్డా ఇండస్ట్రీలో హీరోయిన్గా నిలదొక్కుకున్నట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సయ్యారా సినిమా ప్రస్తుతం బాలీవుడ్ బాక్సాఫీస్ను షేక్ చేస్తూ వసూళ్లను రాబడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986